18 నుంచి ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షలు

శ్రీకాకుళం అర్బన్: మార్చి 18 నుంచి 27 వరకు ఓపెన్ స్కూల్ సొసైటీ పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ మనజీర్ జిల్లానీ సమూన్ తెలిపారు. కలెక్టరేట్‌లో పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై శుక్రవారం సమీక్షించారు. ఈ పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతాయని చెప్పారు. జిల్లాలో పదో తరగతి పరీక్షా కేంద్రాలు 4, ఇంటర్ పరీక్షా కేంద్రాలు 7 ఉన్నాయన్నారు. పదికి 840 మంది, ఇంటర్‌కు 1800 మంది హాజరుకానున్నట్లు వివరించారు. 3 ఫ్లైయింగ్ స్క్వాడ్స్ టీమ్‌లు, చీఫ్ సూపరింటెండెంట్లు 11 మందిని ఏర్పాటు చేసినట్లు వివరించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలు పారా మెడికల్ సిబ్బంది ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు నిర్ణీత సమయానికి చేరుకోవాలన్నారు. పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు.

ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

- తొలి రోజు 653 మంది గైర్హాజరు
- లైవ్ స్ట్రీమింగ్‌లో పర్యవేక్షణ
- పలు కేంద్రాలను పరిశీలించిన ఫ్లయింగ్ స్క్వాడ్‌లు

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు కావడంతో ఎక్కువ మంది నిర్ణీత సమయానికి ముందే పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. జిల్లాలో ఎక్కడా ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా మొదటి రోజు తెలుగు, సంస్కృతం పరీక్షలు జరిగాయి. 83 కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షలకు 20,847 మంది విద్యార్థులు హాజరు కావాల్సి 20, 194 మంది (96.87 శాతం) పరీక్ష రాశారు. పరీక్షలకు 653 మంది గైర్హాజరయ్యారు. వీరిలో జనరల్ గ్రూపు విద్యార్థులు 19,523 మంది రాయాల్సి ఉండగా 18,977 మంది (97.20 శాతం) హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 1324 మంది హాజరు కావాల్సి ఉండగా 1217 మంది (91.92శాతం) రాశారు. తొలి రోజు పరీక్షల్లో ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదు. ఇంటర్ బోర్డు ప్రాంతీయ అధికారి (ఆర్ఐఒ) ప్రగడ దుర్గారావు మునసబుపేటలోని గాయత్రీ జూనియర్ కళాశాల, పెద్దపాడులోని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమశాఖ బాలికల రెసిడెన్షియల్ కళాశాల, రామలక్ష్మణ కూడలి సమీపంలోని శ్రీ చైతన్య కళాశాల పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.పరీక్షల ప్రత్యేక అధికారి డివిఇఒ కె ప్రకాశరావు టెక్కలిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, విశ్వజ్యోతి కళాశాల తదితర పరీక్ష కేంద్రాలను పరిశీలించారు

శ్రీకాకుళం : పరీక్షా కేంద్రాలనికి వెళ్తున్న విద్యార్థులు

శ్రీకాకుళం : పరీక్షలు రాసేందుకు సిద్ధంగా ఉన్న విద్యార్థులు

లైవ్ స్ట్రీమింగ్‌లో పరిశీలన

అన్ని కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల ద్వారా జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఇంటర్ బోర్డు అధికారులు పరిశీలించారు. శ్రీకాకుళం నగరంలోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో పరీక్ష గదులను, పరీక్షలు జరగుతున్న తీరును పరిశీలించారు

పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు

పరీక్ష కేంద్రాల ఎటువంటి ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించి కేంద్రాల్లోకి విడిచిపెట్టారు. సెల్‌ఫోన్లు, క్యాలికేటర్లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులను లోపలికి అనుమతించలేదు. ప్రాథమిక చికిత్స కోసం అవసరమైన వైద్య సిబ్బందిని ఏర్పాటు చేశారు

అదనపు ఎస్‌పి పరిశీలన

అదనపు ఎస్‌పి జి ప్రేమ కాజల్ పలు పరీక్ష కేంద్రాలను సందర్శించారు. శ్రీకాకుళం నగరంలోని స్థానిక శ్రీ చైతన్య జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రానికి వెళ్లి పరీక్షలు జరగుతున్న తీరును పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలీసు బందోబస్తుకు సంబంధించి పలు సూచనలు చేశారు

నేడు ద్వితీయ సంవత్సరం పరీక్షలు

ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు శనివారం నుంచి మొదలు కానున్నాయి. పరీక్షలకు 25,765 మంది విద్యార్థులు హాజరు కానున్నారు

వజ్రపుకొత్తూరు మండలం గోవిందపురం ప్రభుత్వం జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఇంటర్ పరీక్షకు 15 మంది గైర్హాజరైనట్లు ప్రిన్సిపాల్ రమేష్‌కుమార్ తెలిపారు.

పాతపట్నంలో అశాంతి

- ఎమ్మెల్యే రెడ్డి శాంతిపై పతాకస్థాయికి చేరిన అసమ్మతి
- పేలవంగా 'మేము సిద్ధం... బూత్ సిద్ధం'
- సమావేశాన్ని బహిష్కరించిన వైసిపి ముఖ్య నాయకులు

మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతిపై అసమ్మతి పతాక స్థాయికి చేరింది. పాతపట్నంలో శుక్రవారం ఎఎస్ఎన్ కళ్యాణ మండపంలో నిర్వహించిన 'మేం సిద్ధం.. మా బూత్ సిద్ధం' సమావేశానికి ముఖ్య నాయకులు బహిష్కరించారు. నియోజకవర్గం పరిధిలోని పాతపట్నం, మెళియాపుట్టి, కొత్తూరు, హిరమండలం, మెళియాపుట్టి మండలాలకు చెందిన పార్టీ శ్రేణులతో పాతపట్నంలో భారీగా సమావేశం నిర్వహించి తన పట్ల అసమ్మతి ఏమీ లేదని చాటుకోవాలని ఎమ్మెల్యే, అనుచరులు భావించారు. సమావేశాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నాయకులు ఇంటింటికీ వెళ్లి మరీ పిలిచారు. అయినా ఫలితం కనిపించలేదు. పార్టీ ముఖ్య నాయకులు, వారి అనుచరులు సమావేశానికి హాజరు కాలేదు. దీంతో సమావేశం అనుకున్నంత స్థాయిలో విజయవంతం కాకపోవడంతో ఆమె అనుచరుల్లో నైరాశ్యం అలుముకుంది. పాతపట్నం సమావేశానికి పార్టీ డిప్యూటీ రీజనల్ కో-ఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), వైసిపి జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ హాజరవుతున్నారని సమాచారమిచ్చినా... సమావేశానికి వచ్చేందుకు నాయకులెవరూ ఇష్టపడలేదు. ఐదు మండలాలకు చెందిన ఎంపిపిలు, జడ్‌పిటిసిలు, పలువురు సర్పంచ్‌లు గైర్హజరయ్యారు. నియోజకవర్గంలో 160 పంచాయతీలు ఉండగా, 90 పంచాయతీల నుంచి నాయకులు, వారి అనుచరులు హాజరు కాలేదని తెలుస్తోంది. ఇందుకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి వైఖరే ప్రధాన కారణమని అసమ్మతి నాయకులు మండిపడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నాటి నుంచి ప్రారంభమైన అసమ్మతి ఇంతింతై వటుడింతై అన్నట్లు తీవ్ర స్థాయికి చేరింది. ఎన్నికల సమయంలో ఒంటెత్తుపోకడలతో ఇష్టానుసారం వ్యవహరించడంతో అన్ని మండలాల నాయకులు తిరగబడ్డారు. ఎంపిపి, వైస్ ఎంపిపి, జడ్‌పిటిసిల పదవులకు అభ్యర్థుల ఎంపిక విషయంలో సీనియర్లను, తొలి నుంచి పార్టీకి కష్టపడి పనిచేసిన వారిని పక్కన పెట్టడంతో అసమ్మతికి బీజం పడింది. అసమ్మతి క్రమేణా పెరిగి జగన్ ముద్దు, ఎమ్మెల్యే వద్దు అంటూ నాయకులు, పార్టీ శ్రేణులు రోడ్డెక్కిన పరిస్థితికి దారి తీసింది. చివరకు ఈ నెల 25న పార్టీ ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డిని సైతం కలిసారు. రెడ్డి శాంతికి టికెట్ ఇస్తే ఓటమి తప్పదని తేల్చి చెప్పారు. కొత్తూరు వైస్ ఎంపిపి తులసీవరప్రసాదరావుకు టిక్కెట్ ఇస్తే గెలిపించుకుంటామని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

అసమ్మతికి అద్దం పడుతున్న 'సిద్ధం' సమావేశం

'మేం సిద్ధం, మా బూత్ సిద్ధం' నినాదంతో నిర్వహించిన సమావేశానికి ముఖ్య నాయకులు, వారి అనుచరులు, గైర్హాజరు కావడం నియోజకవర్గంలో నెలకొన్న అసమ్మతికి అద్దం పడుతోంది. నియోజకవర్గంలో మొత్తం 322 బూత్‌లు ఉండగా బూత్‌కు 15 మంది చొప్పున సమావేశానికి 4830 మంది హాజరు కావాల్సి ఉంది. సమావేశానికి మాత్రం కేవలం 250 నుంచి 300 మంది వరకు వచ్చినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే రెడ్డి శాంతితో తాడోపేడో తేల్చుకోవడానికే సిద్ధమైన అసమ్మతి నాయకులు, బూత్ కమిటీ సభ్యులు సమావేశానికి గైర్హాజరయినట్లు తెలిసింది. పాతపట్నంలో అభ్యర్థిని మార్చడం తప్ప వేరే మార్గం లేదని వారు తేల్చి చెప్తున్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి వై నాట్ 175 అంటున్నా... ఇక్కడ మాత్రం ఎమ్మెల్యే రెడ్డి శాంతిని మార్చుకుంటే ఓటమి తప్పదని వారు హెచ్చరిస్తున్నారు.

వందరోజుల పని దినాలే లక్ష్యం

- విధి నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు
- డ్వామా పీడీ జి.వి.చిట్టిరాజు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లాలోని అన్ని మండలాల్లోనూ సిబ్బంది క్షేత్రస్థాయిలో కూలీలకు వంద రోజుల పని దినాల కల్పనే ఏకైక లక్ష్యంగా విధులు నిర్వహించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ గంటా వెంకట చిట్టిరాజు ఆదేశించారు. నగరంలోని డ్వామా కార్యాలయంలో ఎపిడిలు, మండలాల ఎపిఒలు, ఇసిలు, టెక్నికల్ అసిస్టెంట్లతో ఉపాధి హామీ పనుల ప్రగతిపై శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే కొన్ని మండలాల్లో 70 రోజులు పనిదినాలు పూర్తి చేసుకున్న కూలీలకు వంద పని దినాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 1,16,108 మందికి వంద రోజుల పనిధినాల కల్పన లక్ష్యమని, ఆ లక్ష్యాన్ని చేరుకోని సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలోనే జిల్లా ఉపాధి పనుల కల్పన, నిబంధనలు అమలు వంటి అంశాల్లో ముందంజలో ఉన్నామని అన్నారు. అందుకు ఉద్యోగుల కృషి ప్రశంసనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ పనిప్రదేశాల్లో కూలీల సంఖ్యను మరింత పెంచాలని లక్ష్యాన్ని నిర్దేశించారు.

సగటు కూలి పెరగాల్సిన అవసరం ఉందని, అదే సమయంలో సగటు పనిదినాలూ ఎక్కువగా ఉండేలా దృష్టిసారించాలని సూచించారు. ఎస్‌సిలకు, ఎస్‌టిలకు, వికలాంగులకు పూర్తిస్థాయిలో ఉపాధిని కల్పించాల్సిందేనని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో రెండు పూటలా పనులు జరగాలని, అదే సమయంలో స్థానిక జాబ్ కార్డుదారులకు ఉపాధి కల్పించాల్సిన మేరకు పనులు గుర్తించాలన్నారు. ఈ నెల 4లోపు జిల్లా కార్యాలయానికి వివరాలు పంపించాలన్నారు. ఉపాధి అమలుకు సంబంధించి స్పందనలో ఎటువంటి ఫిర్యాదులు రాకుండా మండలాల స్థాయిలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో పర్యవేక్షణ అధికారి కె.వి.అప్పలనాయుడు, ఎపిడిలు పి.రాధ, శైలజ, జి.హరిత, లోకేష్, మురళీకృష్ణ పాల్గొన్నారు.

అభివృద్ధిపై చర్చకు సిద్ధం

ఎంపీ రామ్మోహన్ నాయుడు, టిడిపి జిల్లా అధ్యక్షులు రవికుమార్

మాట్లాడుతున్న రామ్మోహన్ నాయుడు, రవికుమార్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

అభివృద్ధిపై చర్చకు టిడిపి సిద్ధమని ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ వైసిపి నాయకులు సవాల్ విసిరారు. నగరంలోని జిల్లా టిడిపి కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. యువత మేలుకో... ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకో... వైసిపి నేతల ఒత్తిళ్లకు లొంగిపోవద్దని సూచించారు. జగన్ యువకులు, కూలీలు పొట్ట చేత పటుకుని ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని అన్నారు. ఏటా జాబ్ కేలెండర్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత మడమ తిప్పారని ఆరోపించారు. ఫీజు రీయంబర్‌సమెంట్ సకాలంలో అందక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని చెప్పారు. విదేశీ విద్యనూ రద్దు చేశారని చెప్పారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ భృతి రూ.3 వేలు అందిస్తామని హామీనిచ్చారు. ఐదేళ్ల పాటు 20 లక్షల ఉద్యోగాలను ఇస్తామన్నారు. యువత భవిష్యత్ కోసం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇండ్రస్ట్రీయల్ కారిడార్‌ను ఏర్పాటు చేస్తామని అన్నారు. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కును సక్రమైన మార్గంలో వినియోగించుకోవాలని సూచించారు. సమావేశంలో టిడిపి నాయకులు పి.ఎం.జె.బాబు, బొణిగి భాస్కరరావు, మెండ దాసు, మెట్ట సుజాత, అనెపు రామకృష్ణ, మాదారపు వెంకటేష్, భాస్కర్, శంకర్ పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై నిరంతర నిఘా

- డబ్బు, మద్యం అక్రమ రవాణాపై దృష్టి
- కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

వచ్చే సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబరులో పోలీస్, వాణిజ్య పన్నులశాఖ, ఎక్సైజ్, ఆదాయపు పన్ను శాఖల అధికారులతో శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో కట్టుదిట్టమైన నిఘా ఉండాలన్నారు. ఎన్నికల నిర్బంధ నిర్వహణ వ్యవస్థని సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు. ఎన్నికల సమీపిస్తున్న వేళ జిల్లాలో సున్నితమైన ప్రాంతాల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించేలా అధికారులు అన్నివిధాలా సిద్ధంగా ఉండాలన్నారు. జిల్లా సరిహద్దు ప్రాంతాలు ఒడిశా అనుకొని ఉండడంతో అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టుల నిర్వహణపై దృష్టిసారించాలన్నారు. డబ్బు, మద్యం, మాదకద్రవ్యాలు అక్రమ రవాణా జరగకుండా చూడాలన్నారు. ప్రత్యామ్నాయ మార్గాల్లో అక్రమ రవాణా జరిగే ప్రమాదం ఉందని, అందువల్ల ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ప్రధానంగా రాత్రి వేళ గస్తీ తో పాటు తనికీలు చేపట్టాలన్నారు. సరిహద్దు ప్రాంతాల్లోని చెక్‌పోస్టుల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తర్వాత ఎంసిసి, ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి, విఎస్టీ, తదితర అన్ని రకాల టీమ్‌లు అప్రమత్తమవుతాయన్నారు. చెక్‌పోస్టుల్లో సీజ్ చేసిన వివరాలను రోజూ నివేదించాలన్నారు. పోలీస్, ఇన్కమ్ ట్యాక్స్, ఎక్సైజ్ శాఖ, సెంట్రల్ గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్, కమర్షియల్ ట్యాక్స్ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. డబ్బు, మద్యం, డ్రగ్స్, ఇతర యాంటీ సోషల్ ఐటమ్స్ అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ముందస్తుగానే అక్రమ రవాణా జరిగే అవకాశాలున్న నేపథ్యంలో నిత్యం అప్రమత్తంగా ఉంటూ అక్రమ రవాణాని అరికట్టాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, జిల్లా అటవీ శాఖా అధికారిణి నిషాకుమారి, డిఆర్ఒ ఎం.గణపతిరావు, అడిషనల్ ఎస్‌పి ప్రేమకాజుల్, లీడ్ బ్యాంకు మేనేజర్ సూర్యకిరణ్, ఇన్కమ్ ట్యాక్స్ ఆఫీసర్ నాగరాజు, డిటిఒ చంద్రశేఖర్‌రెడ్డి, సి సెక్షన్ సూపరింటెండెంట్ కూర్మారావు, చక్రవర్తి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

మాట్లాడుతున్న గోవిందరావు

ఐటిడిఎను ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి- మెళియాపుట్టి

జిల్లాలో ఐటిడిఎను ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు డిమాండ్ చేశారు. స్థానిక్ట సిపిఎం కార్యాలయంలో సిపిఎం నాయకులు కె.సూరయ్య అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో గిరిజన గ్రామాలను ఐదో షెడ్యూల్లో చేర్చాలన్నారు. ఐటిడిఎ లేకపోవడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన భూములను గిరిజనేతరులు ఆక్రమించుకుంటున్నారని విమర్శించారు ఎక్కడెక్కడ వారో వచ్చి తప్పుడు పత్రాలు సృష్టించి ప్రభుత్వం అండతో భూములు గుంచుకోవడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. గ్రామాల్లో గిరిజన భూ సమస్యను ప్రభుత్వాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అన్యాయమన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అడవులను కొండలను కార్పొరేట్ సంస్థకు ధారాదత్వం చేయడానికి పూనుకుందన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపికి వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు మద్దతు ఇవ్వడం సిగ్గుచేటు అన్నారు. 2007లో ప్రారంభించిన ఆఫ్‌షోర్ రిజర్వాయరు 17 ఏళ్లు కావస్తున్నా... 13 కిలోమీటర్ల కాలువ పనులు ఇప్పటికీ పూర్తి కాకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నీరు లేక రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నారు. సమావేశంలో సిపిఎం నాయకులు హనుమంతు ఈశ్వరరావు, డి.దామోదరరావు, కె.నారాయణరావు పాల్గొన్నారు.

50 రోజులైనా ధాన్యం డబ్బులు చెల్లించరా?

ప్రజాశక్తి- నందిగాం



మాట్లాడుతున్న మోహనరావు

ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు రైతుల ఖాతాలకు వెంటనే జమచేయాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు డిమాండ్ చేశారు. నందిగాంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో రైతుల వద్ద నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు 48 గంటల్లోగా రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేస్తామని, ట్రాన్స్‌పోర్టు డబ్బులూ చెల్లిస్తామని, తరువాత 20 రోజుల్లోగా చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. కానీ, ధాన్యం కొనుగోలు చేసి 50 రోజులవుతున్న ఇప్పటికీ రైతుల ఖాతాలకు డబ్బులు జమ కాకపోవడం అన్యాయమని అన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతు కల్లం వద్దకు వెళ్లి ధాన్యం కొనుగోలు చేస్తామని, మాది రైతు ప్రభుత్వమని, విత్తు నుంచి విక్రయం వరకు అన్ని రైతు భరోసా కేంద్రాల నుంచే చేపడతామని ప్రభుత్వం చెప్పిందని అన్నారు. రైతులు ఇబ్బంది పడకూడదని దళారీలను నమ్మి మోసపోకూడదని ఆర్భాటంగా ప్రకటనలు చేసిన ప్రభుత్వం ఎప్పటికీ రైతులకు డబ్బులు చెల్లించకపోవడానికి కారణం ఏమిటని ప్రశ్నించారు. జిల్లాలో 8 లక్షల టన్నులకు పైగా ధాన్యం దిగుబడి వస్తుందని, ఐదున్నర లక్షల టన్నుల వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు నాలుగున్నర లక్షల మెట్రిక్ టన్నులూ కొనుగోలు చేయలేదని వ్యాఖ్యానించారు. తేమ, నాశరకం పేరు చెప్పి 80 కేజీలకు బదులుగా 85 కేజీల వరకు రైతుల వద్ద నుంచి అక్రమంగా తీసుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం గాని, అధికారులు గాని పట్టించుకోకపోవడం సరికాదన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాగాది వాసుదేవరావు, పాలిన సాంబమూర్తి పాల్గొన్నారు.

ఆర్‌బికెల్లో పంటల ముసాయిదా జాబితా

శ్రీకాకుళం అర్బన్ : జిల్లాలో ఈ ఏడాది రబీ సాగు 1,31,300 ఎకరాల్లో ఈక్రాఫ్ నమోదు పూర్తయిందని వ్యవసాయ శాఖ జెడి కె.శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఈ-పంట నమోదు అనంతరం ఈ నెల 3వరకు గ్రామాల్లో పంట ముసాయిదా జాబితాను ప్రదర్శిస్తామని అన్నారు. సామాజిక తనిఖీల్లో భాగంగా జిల్లాలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లోనూ ఈ ముసాయిదా ప్రదర్శిస్తామని చెప్పారు. అభ్యంతరాలు ఉంటే ఈ నెల 5లోగా తెలియజేయాలన్నారు. సామాజిక తనిఖీ అనంతరం ఈ నెల 8న తుది జాబితా ప్రకటస్తామని తెలిపారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM
S.O.P.4/2024

Between:
1: Kollapu Venkata Rao, S/o late Narashimharao, Hindu, aged 48 years. residing at Door No. 16-14-12, Purushotom Colony, Srikakulam Town and District.
2: Kollapu Babji Rao, D/o late Narashimha Rao, Hindu, aged 54 years. residing at Door No. 49-54-7/1/1/2/FF-201, Balayya layout, Srinilayam apartment Seethammadhara, Visakhapatnam -530013.
3: Beera Padma Suhasini, W/o Tataji, D/o late Narashimharao, Hindu, aged 46 years, residing at Door No. 3-2-6, Pappula Vari palem, Kundalapalli Village, East Godavari - 533229.
4: Kollapu Mary Grace, W/o Gunta Chakradhar, D/o late Narashimharao, aged 44 years, residing at Door No. 9-13-100, Flat No. 305, 3rd Floor Kakatiya Towers. New Resuvanipalam, Visakhapatnam - 530003.
...Petitioners.
And: **Nil** ...Respondent.

పై నెంబరు గల పిటిషన్ లో పిటిషనర్స్ సక్షన్ సర్టిఫికెట్ కొరకు పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసినందున సదరు పిటీషన్‌లో ఎవరికైన ఎట్టి అభ్యంతరములున్నచో **తే॥28-03-2024 ఉ॥ 10: 30 ని॥ లకు** పైన తెలిపిన కోర్టు యందు మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై తెలియజేయవలెను . లేనియడల మీ పరొక్షమందు తీర్మానించబడును.

B. HARI NARAYANA
N. BHARGAVA
M.V. KAMESWARA RAO
ADVOCATES, SRIKAKULAM,
CELL: 9441356812

ఎన్నికల నియమావళిపై సంపూర్ణ అవగాహన

జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి ప్రసన్నలక్ష్మి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు రానున్న సాధారణ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలంటే ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసిసి)పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి పిఎస్ఎస్ ప్రసన్నలక్ష్మి అన్నారు. డాక్టర్ బి.అర్.అంబేద్కర్ కళా వేదికలో సాధారణ ఎన్నికలు-2024లకు సంబంధించి ఇఆర్ఒలు, సబ్ డివిజనల్ పోలీసు అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, స్టాటిస్టిక్ సర్వైలెన్స్ టీమ్స్, వీడియో సర్వైలెన్స్ టీమ్స్, వీడియో వ్యూవింగ్ టీమ్స్ ఎన్నికల నియమావళి సిబ్బంది, అసెంబ్లీ నియోజకవర్గాల మాస్టర్ ట్రైనర్స్ శిక్షణా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ శిక్షణలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం సాధారణ ఎన్నికల నిర్వహణను అత్యంత ప్రాధాన్యత, పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతోందన్నారు. ఎన్నికల విధులకు హాజరయ్యే అధికారులు, సిబ్బంది పాత్ర అత్యంత కీలకమైనదన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తుచ తప్పక పాటించాలన్నారు. అందులో ముఖ్యంగా ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ పారదర్శక ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన 24 గంటలలోనే పార్టీలకు సంబంధించిన గుర్తులు, రాజకీయ పార్టీల నేపథ్యం ఉన్న పర్సన్స్‌కు సంబందించిన ఫొటోలను ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రయివేటు, పబ్లిక్ ప్రదేశాల్లో పూర్తిగా తొలగించాలన్నారు. ఎన్నికల విధి నిర్వహణలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు ప్రతి అంశాన్నీ సూక్ష్మ దృష్టితో పరిశీలిస్తూ చిత్తశుద్ధితో, భాధ్యతాయుతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎన్నికల ఖర్చు నియంత్రణపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎస్ఎస్టి, వివిటిల ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వాలన్నారు. ఎంసిఎంసి కమిటీ ద్వారా పెయిడ్ న్యూస్, ప్రకటనల ఖర్చును వ్యయ నియంత్రణ కమిటీకి ఎప్పటికప్పుడు పంపాలన్నారు. సమాచార లోపం లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పోలీస్ సిబ్బంది, ఎన్నికల విధులకు హాజరయ్యే వివిధ శాఖల అధికారులు, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఒ ఆర్.వెంకట్రామన్, డిఐపిఆర్ఒ చెన్నకేశవరావు, మోడల్ ఆఫీసర్ ఎన్.బాలాజీ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రసన్నలక్ష్మి

IN THE HONOURABLE COURT OF THE MACT CUM IV ADDITIONAL DISTRICT JUDGE (SC & ST COURT) AT SRIKAKULAM
I.A. 202/2019 IN MVOP 42/2012

Between: **Gowda Simhadri @ Simma (died). Gowda Kanchana** LR...Petitioner-2.
And: **Nayini Appanna & others** ...Respondent.

To,
R-1. Nayini Appanna, S/o Ramulu, aged 53 years, Driver of Car No. AP30M-8777, R/o Door No. 7-6-24, Reddika Street, Srikakulam town and district.
R-2. Pudi Leelavathi, w/o Ravibabu, aged 51 years, Hindu, Owner of Car No. AP30M-8777, R/o Plot No.55, Ajantha Garden City, Prasanthinagar Colony, Srikakulam town and district.

That the above named Petitioner has filed the above M.V.O.P.42/2012 in IA202/2019 for IA notice against you and the same is posted to **06-03-2024** for your appearance before the Honourable Court. Therefore you are hereby directed to appear before the Honourable Court on**06-03- 2024 at 10-30 A.M.,** either in person or through an Advocate, failing which the matter will be decided as per Law in your absence.

J. GOVINDA RAJU
ADVOCATE, SRIKAKULAM.

అవార్డును అందజేస్తున్న ఆర్‌జెడి జ్యోతికుమారి

ప్రయోగాత్మక బోధనకు ప్రోత్సాహం

రీజనల్ జాయింట్ డైరెక్టర్ జ్యోతికుమారి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

సైన్స్‌పై విద్యార్థుల్లో ఆసక్తి పెంచడంతో పాటు ప్రయోగాత్మక బోధనకులకు ప్రోత్సహించడంలో భాగంగా ప్రసూనాంబ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యాన జిల్లాస్థాయి సైన్స్ అవార్డులు ఇవ్వడం అభినందనీయమని పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు జ్యోతికుమారి పేర్కొన్నారు. నగరంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవంలో పాల్గొన్నారు. ప్రసూనాంబతో తనకున్న సాన్నిహిత్యాన్ని ఆమె గుర్తు చేసుకున్నారు. ఆమె భర్త విజికె మూర్తి ప్రసూనాంబ స్మారక ట్రస్టును ఏర్పాటు చేసి అభ్యుదయ కరమైన సైన్స్‌ను ప్రోత్సహించే అవార్డులు ఇవ్వడం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ ఏడాది అవార్డుకు ఎంపికైన ఎచ్చెర్ల మండలం కొయ్యాం జెడ్‌పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు దయానందకుమార్, సైన్స్ ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణలకు రోలింగ్ షీల్డ్‌ను, రూ.10 వేలు పారితోషకాన్ని అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ వి.జి.కె.మూర్తి, డిఇఒ కె.వెంకటేశ్వరరావు, జిల్లా సైన్స్ అధికారి ఎన్.కుమారస్వామి, ఎంఇఒ జి.రాజేంద్రప్రసాద్, పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్‌ఎం ఎన్.గోవిందరావు, సైన్స్ ఉపాధ్యాయులు రవి, విశ్రాంత డిఇఒ కొత్తకోట అప్పారావు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సంఘ బాధ్యులు

ఒపిఎస్ పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి- టెక్కలి

సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను పునరుద్ధరించాలని కోరుతూ యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన ఒపిఎస్ పుస్తకాన్ని యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కురమాన దాలయ్య పర్యవేక్షణలో చాకిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎం.అనూరాధ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దాలయ్య మాట్లాడుతూ ఒపిఎస్ విధానాన్ని అమలు చేస్తామని, సిపిఎస్‌ను రద్దు చేస్తామని సిఎం జగన్మోహన్‌రెడ్డి మాటిచ్చి మోసం చేశారన్నారు. కార్యక్రమంలో టెక్కలి మండల శాఖ కార్యదర్శి తమ్మినేని వైకుంఠరావు, పొట్నూరు జగదీష్, బాడాన నారాయణరావు, గణపతిరావు, కాపల నారాయణరావు, మోహిణి, సిబ్బంది పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న ఎపిటిఎఫ్ నాయకులు

ఉపాధ్యాయుల ధర్నా

ప్రజాశక్తి- కొత్తూరు

ఎపిటిఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం ఎపిటిఎఫ్ కొత్తూరు మండల శాఖ పాత తాలూకా కేంద్రంలో ఎపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కె.శాంతరావు ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతారావు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డిఎలను వెంటనే విడుదల చేయాలని, ఐఆర్ బకాయిలను వెంటనే ఇవ్వాలని, సిపిఎస్‌ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొత్తూరు మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.గణపతిరావు, యు.బాలకృష్ణ, ఉపాధ్యక్షులు వి.శ్రీనివాసరావు, హిరమండలం శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సింహాచలం, వేణు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఐ గణేష్

కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు

శ్రీకాకుళం అర్బన్ : ప్రతి విద్యార్థీ ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించి కళాశాలకు, తల్లితండ్రులకు మంచిపేరు తేవాలని వన్‌టౌన్ ఎస్ఐ బలివాడ గణేష్ అన్నారు. నగరంలోని అరసవల్లి రోడ్డులో ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో మదర్స్ లవ్ ఫౌండేషన్ ఆధ్వర్యాన శుక్రవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువుని నిర్లక్ష్యం చేస్తూ.. మత్తు పదార్థాలకు బానిసకావద్దని సూచించారు. ప్రేమ పేరుతో ఆకర్షితులై అందమైన జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. గురువులను, తల్లిదండ్రులను గౌరవిస్తే ఉజ్వల భవిష్యత్ సాధ్యమవుతుందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.శివశంకర్ మాట్లాడుతూ ప్రతి చిన్న విషయాన్నీ అతి ఆలోచించి ప్రాణాలను తీసుకోవద్దన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ బరాటం శ్రీనివాస చక్రవర్తి, మదర్స్ లవ్ ఫౌండేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ సుప్రజ రౌత్, డోకి శ్రావణ్, జిల్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ జాడ సాయి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి రాజశేఖర్

పల్స్‌పోలియోను విజయవంతం చేయాలి

బూర్జ: ఈ నెల 3న ఆదివారం జరగనున్న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారి రాజశేఖర్ సూచించారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లతో పాటు వాలంటీర్లు తమ పరిధిలో ఉన్న 50 గృహాలను సున్నా నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలను గుర్తించి పల్స్ పోలియో చుక్కలను వేసుకునే విధంగా కృషి చేయాలన్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో శతశాతం పోలియో కార్యక్రమంజరిగేలా ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో సిహెచ్ఒ మురళీ, సూపర్‌వైజర్ సరోజిని, ఎంఎల్‌హెచ్ పిలు, ఎఎన్‌ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

శ్రీకాకుళం అర్బన్ : రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా పిలుపు మేరకు గత నెల 26 నుంచి ఈ నెల 1వరకు జిల్లాలో నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. అందులో భాగంగా లీడ్ బ్యాంకు ఆధ్వర్యాన వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు కలెక్టరేట్‌లో కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ నగదు, బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు.

నాణ్యమైన వైద్యం అందించాలి

ప్రజాశక్తి- జి.సిగడాం

పిహెచ్‌సి ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ అన్నారు. మండలంలో డాక్టర్ రెడ్డీస్ ఆర్థికసాయంతో ఆధునికీకరించిన జి.సిగడాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సిఇఒ షమిక్ ట్రెహాన్‌తో కలిసి శుక్రవారం పున:ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందించాలనే ఉద్దేశ్యంతో మారుమూలన ఉన్న పిహెచ్‌సిలను సుందరీకరణ చేసి, అన్ని ఆధునిక సౌకర్యాలతో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ అభివృద్ధి చేసారని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలానే లేబర్ రూమ్, లేబోరేటరీల్లో అత్యాధునిక సదుపాయలు కల్పించారని, ఉచితంగా రక్తపరీక్షలు, ప్రసవాలు చేస్తారన్నారు. వీటిని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సిఇఒ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 8 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఇదే స్థాయిలో ఆధునికరించామని, మరో 9 పిహెచ్‌సిల పనులు నవీకరణకు సిద్ధంగా ఉన్నాయన్నారు. రెడ్డీస్ ఫౌండేషన్ హెడ్ - హెల్త్, న్యూట్రిషన్ సత్తి శ్రీనివాస్ మాట్లాడుతూ నర్సింగ్ స్టాఫ్ ప్రసవాలు జరుపడానికి, అత్యవసర చికిత్సలు అందించటానికి కావాల్సిన నైపుణ్య శిక్షణను అందించామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ సీనియర్ డైరెక్టర్ కెవిఎస్ఎన్ రాజు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్

పిహెచ్‌సిని ప్రారంభిస్తున్న కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

ప్రణవ్ కుమార్ చౌదరి, రెడ్డీస్ ప్రతినిధిలు జోగారావు, దీపక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ మీనాక్షి, ఆర్‌డిఒ రంగయ్య, డిటి నిర్మల, ఎంపిపి సత్యవతి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు వెంకట రమణ, సర్పంచ్ ఈశ్వరమ్మ, ఎంపిటిసి కీర్తి, తవుడమ్మ మెడికల్ ఆఫీసర్ యశ్వంత్, సుమభిందు, సిహెచ్ఒ శివప్రసాద్ పాల్గొన్నారు.

నేడు 'డయల్ యువర్ యూనివర్సిటీ'

ఎచ్చెర్ల: డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో ప్రతినెల నిర్వహించే 'డయల్ యువర్ యూనివర్సిటీ' కార్యక్రమం శనివారం జరగనుంది. ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగనుందని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.అడ్డయ్య తెలిపారు. అకడమిక్ అంశాలకు సంబంధించి సందేహాలు నివృతికి, సూచనలు అందించేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశాలల ప్రతినిధులు నేరుగా 82478 61919 నెంబర్‌కు ఫోన్ చేసి ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చునని సూచించారు.

రావివలసలో సేవా శిబిరం

టెక్కలి: విద్యార్థులు చదువుతో పాటు సామాజిక దృక్పథాన్ని అలవర్చుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తెంబూరు గోవిందమ్మ అన్నారు. డిగ్రీ కళాశాల జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో మండలంలోని రావివలసలో సేవాశిబిరాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు సమాజసేవ పట్ల అంకిత భావంతో పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలకృష్ణ, పిఒ కందిగొల్ల, వైస్ ప్రిన్సిపాల్ బేపల సతీష్ కుమార్, ఎంపిటిసి ఎం. కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి- బూర్జ

శ్రీనివాసరావు

మండలంలోని ఓ.వి.పేటలో ఉన్న ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బొడ్డేపల్లి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 3 నుంచి 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నామని అన్నారు. విద్యార్థులు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో ఐదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులు రూ.75, ఓసి, బిసి విద్యార్థులు రూ.వంద చెల్లించి దరఖాస్తుల చేసుకోవచ్చు అన్నారు. ఏప్రిల్ 21న ఆదర్శ పాఠశాలలు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు.

రణస్థలం: మండలంలోని కొండములగాం ఎపి మోడల్ స్కూల్ ఆరో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

జి.సిగడాం: మండల కేంద్రంలో ఉన్న ఎపి మోడల్ స్కూల్‌లో 6వతరగతి ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ అన్నా శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఇంటి పన్నుల వసూలు వేగవంతం

నందిగాం : ఇంటి పన్ను వసూలు వేగవంతం చేయాలని డిఎల్‌పిఒ ఐ.వి.రమణ ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఇఒపిఆర్‌డి రాజారావు అధ్యక్షతన కార్యదర్శులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు సంతోష్‌కుమార్, చంద్రశేఖరరావు పాల్గొన్నారు.

5న లావేరు మండల సమావేశం

ప్రజాశక్తి- లావేరు

మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వ సభ్యసమావేశం ఈనెల 5న ఉదయం 11 గంటలకు ఎంపిపి లుట్ట అమ్మాజమ్మ అధ్యక్షతన జరగనుందని ఎంపిడిఒ కె.ఎస్. కొండలరావు ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు హాజరుకావాలని కోరారు. అన్నిశాఖల మండల స్థాయి అధికారులు పూర్తిస్థాయి సమాచారంతో సకాలంలో హాజరు కావాలన్నారు.

శిరీషతో మాట్లాడుతున్న మత్స్యకారులు

మత్స్యకారులను ఆదుకోవాలి

పలాస : వైసిపి ప్రభుత్వం మత్స్యకారులకు అన్యాయం చేసిందని, మత్స్యకార సమస్యలను పరిష్కరించాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషను కోరారు. శుక్రవారం పలాస టిడిపి కార్యాలయంలో మత్స్యకారులు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషను మర్యాదపూర్వకంగా కలిశారు. వైసిపి ప్రభుత్వం మత్స్యకారులను విస్మరించిందని, టిడిపి ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలతో ఆదుకుందని, త్వరలో రాబోయే ప్రభుత్వంలో మత్స్యకారులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వజ్రపుకొత్తూరు టిడిపి మండల అధ్యక్షుడు మోహనరావు, పార్లమెంట్ బిసి ప్రధాన కార్యదర్శి పాపారావు, గుల్ల చిన్నారావు, అంబటి రామకృష్ణ, రామారావు పాల్గొన్నారు.

కళావెంకటరావుతో టిడిపి నాయకులు

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

ఎచ్చెర్ల : చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి కిమిడి కళావెంకటరావు అన్నారు. మండలం ఎస్.ఎం.పురం పంచాయతీ టిడిపి నాయకులు, మాజీ సర్పంచ్ చౌదరి అవినాష్ (నాని) శుక్రవారం మాజీ మంత్రి, ఎచెర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి కిమిడి కళావెంకటరావును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అవినాష్ మాట్లాడుతూ ఎస్.ఎం.పురం పంచాయతీ నుంచి అందరం కలిసి పని చేస్తామని, కళావెంకటరావును ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించు కుంటామన్నారు. కళావెంకటరావును కలిసిన వారిలో యశ్వంత్ పురం గ్రామ టిడిపి నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

లబ్ధిదారునితో మాట్లాడుతున్న స్పీకర్ సీతారాం

ఇంటింటికీ సంక్షేమం

ప్రజాశక్తి- పొందూరు

అర్హతే ప్రామాణికంగా రాష్ట్రంలో ఇంటింటికీ సంక్షేమ పథకాలను అందజేసిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలం లోలుగులో జెడ్‌పిటిసి లోలుగు కాంతారాం ఆధ్వర్యంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కుల, మత, ప్రాంతీయమనే తారతమ్యం లేకుండా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 98శాతం అమలు చేశామని, రానున్న ఎన్నికల్లో వైసిపి విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గ్రామంలో సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న లబ్ధిని చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిది కిల్లి నాగేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, వైసిపి మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, సర్పంచ్ లోలుగు ధనలక్ష్మి, ఎంపిటిసి లక్ష్మంనాయుడు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

నీటిశుద్ధి ప్లాంట్ పనులు ప్రారంభించాలి

నగర కార్పొరేషన్ కమిషనర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలోని వాంబే కాలనీలో వద్ద మురుగు నీటి శుద్ధి ప్లాంట్ పనులను తిరిగి ప్రారంభించాలని, త్వరితగతిన చర్యలు తీసుకోవాలని నగర కార్పొరేషన్ కమిషనర్ తమీమ్ అన్సారియా అన్నారు. సంబంధిత ప్రజారోగ్య శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ పి.గణపతి, మున్సిపల్ ఇంజినీర్ పొగిరి సుగుణాకర్, ఇతర సిబ్బందితో కలిసి శుక్రవారం నగరంలో పర్యటించారు. నగరంలోని మిర్తిబట్టితో పాటు ఆదివారంపేట నుంచి కలెక్టరేట్ వరకు నదికి ఆనుకుని ఉన్న ప్రాంతాల నుంచి వచ్చే మురుగునీటి కాలువలను వాంబేకాలనీ వద్ద నిర్మించే మురుగు నీటి నిల్వ బావి (స్లంపు) వద్దకు చేర్చేందుకు గతంలో పనులు చేపట్టారని ఇంజినీరింగ్ అధికారులు ఆమె దృష్టికి తీసుకొచ్చారు. అక్కడి నుంచి పైపులైను ద్వారా పొన్నాడ కొండ వద్ద నిర్మించే శుద్ధి కేంద్రానికి తరలించాల్సి ఉంటుందని అన్నారు. మురుగునీటిని శుద్ధి అనంతరం నదిలో విడిచిపెట్టేందుకు ప్రాజెక్టు మంజూరు చేసేందుకు

మ్యాప్ పరిశీలిస్తున్న కమిషనర్ అన్సారియా

గతంలో డిజైన్ చేశారని వివరించారు. దీంతో పాటు మురుగునీరు శుద్ధి చేయడం ద్వారా వచ్చిన వ్యర్థాలతో సేంద్రీయ ఎరువులు తయారు చేయాలనే ఉద్దేశంతో మొదటి దశ పనులు చేపట్టామన్నారు. ఈ పనులు సగరంలో నిలిచిపోవడంతో రెండో దశ పనులు చేపట్టలేక పోయామని చెప్పారు. నదికి రెండో వైపున ఉన్న గుజరాతీపేట, పి.ఎన్.కాలనీ పరిసర ప్రాంతాల మురుగు నీటిని గుజరాతీపేట వద్ద మరో శుద్ధి కేంద్రం నిర్మించి అక్కడి నుంచి పొన్నాడ వద్దకు పైపులైన్ల ద్వారా తరలించాల్సి ఉందని వివరించారు. అనంతరం దీనికి సంబంధించిన మ్యాపులను ఆమె పరిశీలించారు.

ప్రజ్ఞ వికాస్ పరీక్ష విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

సామాజిక బాధ్యతగా పదో తరగతి విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు అధ్యయనం పోరాటం అన్న లక్ష్యంతో భారత విద్యార్థి ఫెడరేషన్ పనిచేస్తోందని, అందులో భాగంగా గత నెల 6,7,8 తేదీల్లో ప్రజ్ఞా వికాస్ పరీక్షలను నిర్వహించినట్టు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి.చందు తెలిపారు. ఈ పరీక్షల్లో విజేతలను శుక్రవారం ప్రకటించి అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రథమ స్థానంలో శ్రీచైతన్య విద్యార్థి భువనేష్, ద్వితీయ స్థానంలో కేశవరెడ్డి పాఠశాల విద్యార్థి వి.సాయిచంద్రరాజు, తృతీయ స్థానంలో వరం మున్సిపల్ హైస్కూల్ విద్యార్థి ప్రేమ్‌కుమార్‌లు నిలాచారన్నారు. ఇదే స్ఫూర్తితో పది పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు. ముందస్తుగా నిర్వహించిన ఈ పరీక్షల వల్ల ఒత్తిడిని జయించడానికి వీలు కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు టి.తిరుపతి, బాలికల కన్వీనర్ రేవతి, కమిటీ సభ్యులు వంశి, నితిన్, మహేష్, పవిత్ర పాల్గొన్నారు.

పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి కృషి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

కొత్త ఓటర్ల నమోదు, తొలగింపు, మార్పులకు, చేర్పులకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల సంసిద్ధతకు తీసుకుంటున్న చర్యలపై శుక్రవారం సమీక్షించారు. ఎన్నికల అధికారులు, సిబ్బంది నియామకం, శిక్షణ తదితర అంశాలపై మాట్లాడారు. ఈ సమావేశంలో కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ జిల్లాలో ఎన్నికల నిర్వహణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఫారం 6, 7, 8 దరఖాస్తులు 4,622 మాత్రమే పెండింగ్‌లో ఉన్నట్టు తెలిపారు. అలాగే వివిధ రకాల సమస్యలతో కూడిన 356 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని ఇప్పటికే పరిష్కరించామని చెప్పారు. ప్రతివారమూ

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జెసి

గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి అన్ని వివరాలు తెలియజేస్తున్నామన్నారు. ఎన్నికల అధికారుల శిక్షణ ఇతర అంశాలపై సంసిద్ధత వ్యక్తం చేశారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమల్, పలాస, శ్రీకాకుళం ఆర్‌డిఒ భరత్‌నాయక్, సిహెచ్.రంగయ్య, విద్యాసాగర్, ప్రసన్నలక్ష్మి, చిట్టిరాజు పాల్గొన్నారు.


సచివాలయాన్ని ప్రారంభిస్తున్న స్పీకర్ సీతారాం

సంస్కరణలకు ఆద్యుడు జగన్

ప్రజాశక్తి- సరుబుజ్జిలి

రాష్ట్రంలో విప్లవాత్మకమైన సంస్కరణలకు ఆధ్యుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని కొండవలసలో రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, షళంత్రిలో రూ.17.50 లక్షల నిధులతో నిర్మించిన వైఎస్ఆర్ అరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఆధునిక పద్ధతిలో సాగుపై అవగాహన కల్పించేలా చొరవ చూపాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా అన్ని రకాల ప్రభుత్వ సేవలు ఒకేచోట ప్రజల ముంగిటికే వచ్చాయన్నారు. సచివాలయాల వల్ల ప్రతి సంక్షేమ పథకం అర్హత గల ప్రతి ఒక్కరికీ దక్కుతున్నాయన్నారు. సంక్షేమం, అభివృద్ధికి చిరునామాగా ఎపి నిలిచిందని అన్నారు. నవరత్నాలు పేరుతో పేదలందరికీ ఇళ్లు అందజేసి దేశవ్యాప్తంగా జగన్ అందరి మన్ననలు పొందారని కొనియాడారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు కె.వి.జి.సత్యనారాయణ, జెడ్‌పిటిసి సురవరపు నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు బెవర మల్లేశ్వరరావు, వైస్ ఎంపిపిలు శివానందబాబు, లావేటి అనిల్ కుమార్, జిల్లా బిసి సెల్ డైరెక్టర్ మూడడ్ల రమణ, ఎస్‌సి సెల్ డైరెక్టర్ ఎడ్ల ఈశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కోవిలాపు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పేదలందరికీ ఇళ్లు

పేదలందరికీ జగనన్న ఇళ్లు ఇస్తున్నామని అన్నారు. మండలంలోని నందికొండలో జగనన్న లేఅవుట్లో నూతనంగా నిర్మించిన గృహాలను ప్రారంభించారు. నాలుగు మండలాలతో పాటు మున్సిపాలిటీ పరిధిలో రికార్డు స్థాయిలో నూతన గృహాలు మంజూరయ్యాయని తెలిపారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి- రణస్థలం

స్థానిక శ్రీ కళ్యాణ వెంకటేశ్వర వేదికలో ఎచ్చెర్ల నియోజకవర్గం విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ కలయిక సమావేశం ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్, నరసింహులు నాయుడు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు అన్ని సౌకర్యాలు కల్పించడానికి సిఎం జగన్మోహన్ రెడ్డి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని, భవిష్యత్‌లో మరిన్ని మెరుగైన సేవలను ప్రభుత్వం నుంచి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

పొందడానికి అవసరమైన సమాచారం, సలహాలను అందజేయాలని కోరారు. అనంతరం విశ్రాంత ఉద్యోగులకు నూతన దుస్తులను ఎమ్మెల్యే కిరణ్ కుమార్ అందజేశారు. కార్యక్రమంలో పాపి నాయుడు, నాలుగు మండలాల విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

టిడిపికి పెరుగుతున్న ఆదరణ

కవిటి: గ్రామాల్లో టిడిపికి ఆరణ పెరుగుతుందని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ భార్య నీలోత్పల అన్నారు. మండలంలోన డి.జి.పుట్టుగ, జల్లుపుట్టుగ గ్రామాల్లో బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి టిడిపి మేనిఫెస్టోతో రూపొందించిన పోస్టర్లను అందజేశారు. వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని దుయ్యబట్టారు. టిడిపి నాయకులు వెంకటరమణ, పుల్లట రాజు, బి.గిరి పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి- పొందూరు

ఉషారాణి (ఫైల్)

మండలం బురిడికంచరాంకు చెందిన మజ్జి ఉషారాణి (17) ఇంటర్మీడియట్ విద్యార్థిని గురువారం రాత్రి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ వై.రవికుమార్ తెలిపారు. గత కొంతకాలంగా విద్యార్థిని కడుపునొప్పితో తరచూ బాధపడుతూ ఉండేదని, తాము పొలం పనులకు వెళ్లిపోవడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో కడుపునొప్పి రావడంతో తట్టుకోలేక ఈ విధంగా ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆమె తండ్రి రమణ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఉషారాణి శ్రీకాకుళంలోని ప్రయివేటు కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతుండగా, శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా ముందురోజు ఈ ఘటనకు పాల్పడడంతో తల్లిదండ్రులు తీవ్రంగా రోధిస్తున్నారు. కొద్దిరోజులుగా పరీక్షల కోసం ఎంతగానో శ్రమిస్తూ చదువుతుందని, పరీక్షలకు హాజరై మంచి మార్కులను సాధించి జీవితంలో ఉన్నతంగా ఎదుగుతుందని కలలు కన్న తమ కలలు కల్లలైపోయాయని కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు.

ఆర్‌టిసి బస్సు ఢీకొని వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి- ఆమదాలవలస

రమణ(ఫైల్)

పురపాలక సంఘ పరిధిలో గేటు మలుపు వద్ద ఆర్‌టిసి బస్సు ఢీకొని శెట్టి రమణ (47) అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ-2 ఐ.నాగరాజు తెలిపారు. పోలీసుల సమాచారం మేరకు పురపాలక సంఘంలో 20వ వార్డు వెంగళరావు కాలనీకి చెందిన శెట్టి రమణ మార్కెట్ నిమిత్తం గేటు ప్రాంతానికి వచ్చి తిరిగి వెళ్తున్న సమయంలో కొత్తూరు నుంచి శ్రీకాకుళం వైపు వెళ్తున్న ఆర్‌టిసి ఎక్స్‌ప్రెస్ గేటు వద్దనున్న మలుపు తిరుగుతున్న సమయంలో రమణను ఢీకొనడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. రమణ పెయింటర్‌గా రోజువారి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మృతదేహం వద్దకు బంధువులు చేరుకొని విలపించడంతో ఆ ప్రాంతమంతా విషాదఛాయలు అలముకున్నాయి. మృతునికి భార్య అనురాధ, కుమారుడు ఉన్నారు. భార్య అనురాధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహానికి శవ పంచనామా నిర్వహించి జిల్లా కేంద్రంలోని సర్వజన ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించి అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి

సురేష్ (ఫైల్)

బుర్జ: మండలం నీలంపేట జంక్షన్ వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కొత్తూరు సురేష్ (38) అనే కానిస్టేబుల్ మృతి చెందారు. పోలీసుల కథనం మేరకు బూర్జ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలు ప్రశాంత నిర్వహణ కోసం సురేష్ విధులు నిర్వహించి పరీక్షలు అయిన వెంటనే పరీక్షా పత్రాలు భద్రపర్చుటకు సంబంధిత శాఖ అధికారులతో వెళ్లి తన ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా ఎదురుగా కుక్కలు అడ్డు రావడంతో ఈ ప్రమాదం జరిగింది. వెంటనే స్థానికులు ఇచ్చిన సమాచారంతో 108 వాహనంలో పాలకొండ ఏరియా ఆస్పత్రికి తరలించగా అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళంలో ఒక ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కానిస్టేబుల్ మృతి చెందారు. ఈయనకు భార్య శిరీష, తల్లిదండ్రులు ఉన్నారు. సురేష్ మరణంతో బూర్జలో విషాదఛాయలు అలముకున్నాయి. సురేష్ పోలీసుగా కాకుండా ప్రతి ఒక్కరితో మిత్రునిగా మెలిగేవాడని, ఆయన మరణం చాలా బాధాకరమని ఎస్ఐ జి.వి. ప్రసాద్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విఆర్ఒ ఆత్మహత్యాయత్నం

ఆమదాలవలస : లక్ష్మీనగర్ సచివాలయంలో విఆర్ఒగా విధులు నిర్వహిస్తున్న బగాది కృష్ణకిషోర్ మనస్తాపంతో శుక్రవారం ఉదయం కృష్ణాపురం జంక్షన్‌లో ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈయన ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బగాది తేజేశ్వరరావు తనయుడు. తల్లిదండ్రులు పెళ్లి చేసుకోమని తీవ్ర ఒత్తిడి తెస్తుండడంతో తరచూ ఇంట్లో గొడవలు జరుగుతుండడంతో మనస్థాపం చెంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. తనకు కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నాయని, సమస్యలు నయమైన తర్వాత పెళ్లి చేసుకుంటానని పలుమార్లు తల్లిదండ్రులకు చెప్పినప్పటికీ వారు పెడచెవిన పెట్టి తీవ్ర ఒత్తిడి తేవడంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు కృష్ణ కిషోర్ తెలిపినట్లు పోలీసులు తెలిపారు. కృష్ణ కిషోర్‌ను సమీపంలో ఉన్న జొన్నవలస 30 పడకల ఆస్పత్రికి తరలించి వైద్య చికిత్స అందించారు.

పేదల పక్షపాతి టిడిపి

టెక్కలి : రాష్ట్రంలో టిడిపి పేదల పక్షపాతి పార్టీ అని టిడిపిని ఆ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థుల్ని ఈ ఎన్నికల్లో ఆదరించాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు కోరారు. మండలం వేములవాడ, విశ్వనాథపురం, శ్రీరంగం గ్రామాల్లో శుక్రవారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వైఫల్యం చెందిందని, సామాన్య మధ్యతరగతి ప్రజానీకం బ్రతికేందుకు అవకాశం లేకుండా చేసిందన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు బగాది శేషగిరి, హనుమంత రామకృష్ణ, చాపర గణపతి, మామిడి రాము, పోలాకి షణ్ముఖరావు, గండి చంద్రరావు, మట్ట పురుషోత్తం, మహిళా అధ్యక్షురాలు మండ దమయంతి, బెహరా కాళీ, బసవల్ల అప్పలస్వామి, సోడుమూడి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

వాటర్ ఫిల్టర్ వితరణ

కోటబొమ్మాళి: స్థానిక కొత్తమ్మతల్లి ఆలయానికి కోటబొమ్మాళికి చెందిన లాడి ప్రవీణ్‌కుమార్ వాటర్ ఫిల్టర్‌ను శుక్రవారం వితరణగా అందజేశారు. ప్రవీణ్‌కుమార్ పుట్టినరోజు సందర్భంగా వాల్టస్ కంపెనీకి చెందిన వాటర్ ఫిల్టర్‌ను ఆలయ కార్యనిర్వాహణాధికారి వాకచర్ల రాధాకృష్ణకు కుటుంబ సభ్యులతో కలిసి అందజేశారు. ఈ వాటర్ పిల్టర్‌తో యాత్రికులకు తాగునీటి సమస్య తీరుతుందన్నారు. దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఇఒ కోరారు.

పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న వైస్ ఛాన్సలర్ రజని

పరీక్షా కేంద్రాలు పరిశీలన

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

బిఆర్ఎయులో పిజి కోర్సుల మొదటి సెమిస్టర్ పరీక్షలు శుక్రవారం మొదలయ్యాయి. క్యాంపస్ కేంద్రంగా ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ ఈ పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఆర్ట్స్, సైన్స్ విభాగాలకు చెందిన సబ్జెక్టులకు నిర్వహిస్తున్న ఈ పరీక్షలను వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్.రజని పరిశీలించారు. ఎటువంటి మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా పరీక్షలు జరగాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు మంచినీటి సదుపాయం కల్పించాలని, సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఈమెతో పాటు రిజిస్ట్రార్ ఆచార్య బి.అడ్డయ్య పరీక్షా కేంద్రాల పరిశీలనలో పాల్గొన్నారు. అయితే సైన్స్ కోర్సులకు 370 విద్యార్థులకు 14మంది హాజరు కాలేదు. ఆర్ట్స్ కోర్సులకు 171 మంది విద్యార్థులకు 139 మంది హాజరయ్యారు. మొదటి రోజు స్కిల్ డెవలప్మెంట్ సబ్జెక్టుకు పరీక్షలు జరిగాయి. ఈ నెల 12 వరకు మొదటి సెమిస్టర్ పరీక్షలు కొనసాగనున్నాయి.

వినతిపత్రం అందజేస్తున్న అప్పలనాయుడు

పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరా చేయాలి

ప్రజాశక్తి- రణస్థలం

నియోజకవర్గం పరిధిలో జి.సిగడాం, లావేరు, రణస్థలం, ఎచ్చెర్ల మండలాల్లో గల వ్యవసాయ పంపు సెట్లకు నిర్దేశించిన ప్రకారం ప్రతిరోజు 9 గంటల పాటు విద్యుత్ సరఫరాను కొనసాగించాలని టిడిపి నాయకులు, ఉత్తరాంధ్ర టిడిపి శిక్షణ శిబిరం మాజీ డైరెక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు ఎపిఇపిడిసిఎల్ సూపరింటిండెంట్ ఇంజినీర్‌ను శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే పర్యవేక్షక ఇంజినీరు కార్యాలయంలోఎస్ఇ కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ సరఫరా చేయాల్సి ఉండగా, ఉదయం 9 లేదా 10 గంటలకు వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ సరఫరా ఆరంభిస్తుండడంతో, రెండు నుంచి మూడు గంటలపాటు విద్యుత్‌ను రైతులు నష్టపోవాల్సి వస్తుందని, పూర్తిస్థాయిలో 9 గంటల పాటు విద్యుత్ సరఫరాను కొనసాగించి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

50,945 మందికి విద్యాదీవెన

నమూనా చెక్కును అందజేస్తున్న కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న జగనన్న విద్యా దీవెన కింద జిల్లాలో 50,945 మంది విద్యార్థులకు లబ్ధిచేకూరుస్తూ రూ.35.17 కోట్లు విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమచేశారని కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ తెలిపారు. కలెక్టరేట్‌లో 2023-24లో మొదటి విడత విద్యా దీవెన నమూనా చెక్కును శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో కష్టపడి చదవాలన్నారు. ఏ సమస్య అధిగమించాలన్నా విద్య ఉండాలన్నారు. జిల్లాలో ఎంతో తెలివైన విద్యార్థులు శ్రమ పడి చదవగలిగే నైపుణ్యం గల వారున్నారన్నారు. అటువంటి వారు మరింత కష్టపడి చదవడం ద్వారా సివిల్ సర్వీసెస్, ఇతర ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగాలను అందుకోగలరని అన్నారు. డిగ్రీ తర్వాత సివిల్ సర్వీసెస్ వెళ్లడానికి ప్రభుత్వం సహాయం అందజేస్తుందని అన్నారు. జిల్లాలో ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే 50,945 మంది విద్యార్థులకు 45,869 తల్లుల ఖాతాల్లో రూ.35.17 కోట్లు నగదు జమ అయినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, శ్రీశయన కార్పొరేషన్ డైరెక్టర్ డి.పి.దేవ్, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి విశ్వమోహన్‌రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనురాధ, ట్రైబుల్ వెల్ఫర్ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేస్తున్న రామ్మూర్తి

ఒంటరి మహిళకు ఆర్థికసాయం

ప్రజాశక్తి- లావేరు

మండలం గుమ్మాడం పంచాయతీకి చెందిన నిరుపేద ఒంటరి మహిళ బాడితమాని రామలక్ష్మికి పంచాయతీకి చెందిన టిడిపి యువనాయకుడు మజ్జి రామ్మూర్తి గృహ నిర్మాణనికి తనవంతుగా రూ.3,100 ఆర్థికసాయం అందించారు. పంచాయతీలో ఎవరికి ఎటువంటి సహాయం కావాలన్నా తానున్నానంటూ సహాయం అందిస్తుండడంతో పంచాయతీ ప్రజలు అభినందిస్తున్నారు.

కాంగ్రెస్‌లో చేరిన దుర్గాప్రసాద్

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున బరిలో నిలిచేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రముఖవైద్యులు చిత్రాడ దుర్గాప్రసాద్ అన్నారు. కంచిలి మండలం బలియ పుట్టుకకు చెందిన దుర్గాప్రసాద్ మారుమూల ప్రాంతాల్లో ఉచిత వైద్యసేవలు అందించి అందరిచే ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రజా సేవలు మరింత విస్తృతంగా చేపట్టేందుకు రాజకీయాలు ఎంతగానో దోహద పడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షర్మిల సమక్షంలో పార్టీలో చేరారు. నియోజకవర్గంలో పార్టీ క్యాడర్‌తో కలిసి పార్టీ అబివృద్ధికి కృషి చేస్తానన్నారు.

ఆస్తిపన్ను బకాయిలపై వడ్డీ మాఫీ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలోని ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీని మాఫీ చేస్తూ పురపాలక శాఖ ఇచ్చిన ఆదేశాలను నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగర కార్పొరేషన్ కమిషనర్ తమీమ్ అన్సారియా కోరారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో వార్డు సచివాలయాల కార్యదర్శులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. వార్డు వారీగా ఆస్తి పన్ను బకాయిలను ఆమె సమీక్షించారు. నగరంలో చిన్న నివాస స్థలాలు, ఇళ్లు, కుళాయి పన్నులు, వాణిజ్య సముదాయాలకు విధించిన పన్నులు సకాలంలో చెల్లించని వారి జాబితాలను సిద్ధం చేయాలన్నారు. ఈ జాబితాలను ఆధారంగా వారికి ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా లబ్ధిదారులకు చైతన్య పర్చాలన్నారు. పన్నుపై వడ్డీ మాఫీ ఈ నెల 31 వరకూ ఉంటుందన్నారు. గతంలో వడ్డీ చెల్లించి ఉంటే పన్నులో సర్దుబాటు చేస్తామని స్పష్టం చేశారు.

మాట్లాడుతున్న కమిషనర్ అన్సారియా

బ్యాంకు సేవలపై అవగాహన

మాట్లాడుతున్న వెలుగు ఎపిఎం ప్రసాదరావు

ప్రజాశక్తి- నౌపడ

సంతబొమ్మాలి మండలం డిజిపురం జెడ్‌పి హైస్కూల్లో శుక్రవారం నౌపడ స్టేట్‌బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ దాశరధి గంగరాజు మాట్లాడుతూ విద్యార్థులకు బ్యాంక్ సేవలు, సైబర్ నేరాలు, ఒటిపి మోసాలు, చిట్ ఫండ్ కంపెనీల మోసాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే అటల్ పెన్షన్ యోజన, ప్రధానమంత్రి జీవన జ్యోతి యోజన, ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన, బంగారు నగలపై రుణాలు, బ్యాంకు స్కీములు వివరించారు. అనంతరం విభూతి బ్రదర్స్ మ్యాజిక్ షో నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం కోత చైతన్య మాట్లాడుతూ పాఠశాలలో ఇటువంటి ప్రదర్శనలు నిర్వహించడం వలన విద్యార్థుల్లో బ్యాంకు పథకాలపై అవగాహన కలుగుతుందన్నారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారి బాలకృష్ణ, ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మీకాంతం, లక్ష్మి, తిరుపతిరావు, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ వెంకట వెంకటరమణ అధ్యక్షతన, యుబిఐ బ్రాంచ్ మేనేజర్ సుబ్రాంశు శేఖర్ బెహరా, వెలుగు ఎపిఎం ప్రసాదరావు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో గతంలో 6 సిఎఫ్ఎల్ కేంద్రాలున్నాయని, కొత్తగా మూడవ ఫేస్‌లో ఆరు కేంద్రాలను వివిధ మండలాల్లో ప్రారంభించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ మహంతి, సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు ఎన్.ప్రతాప్, పి.విష్ణు, సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రారంభమైన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

మండలం గొదలాంలో శుక్రవారం జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను జిల్లా పవర్ లిఫ్టింగ్ అధ్యక్షులు, శివశక్తి యువజన సంఘం అధ్యక్షులు పిలక ధనుంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడ కబడ్డీ అన్నారు. శరీర దారుఢ్యానికి, క్రీడాకారుల్లో ఐకమత్యానికి, మానసిక ప్రశాంతతకు క్రీడలు ఎంతో దోహద పడతాయన్నారు. ఈ పోటీల్లో 16 జట్లు పాల్గొన్నాయి. గెలుపొందిన జట్లకు ప్రథమ బహుమతి రూ.15వేలు, ద్వితీయ బహుమతి రూ.10వేలు, తృతీయ బహుమతి రూ.7వేలు, చతుర్ద బహుమతి రూ.7వేలు అందిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం జరిగే పోటీల్లో కొండాపూర్- ఉదయపురం, అయోధ్యపురం- శివరాంపురం, రాయవలస -కొత్తపేట జట్లు పోటీపడ్డాయి. ఈ టోర్నమెంట్‌లో రిఫరీలుగా కె.గవరయ్య, పి.శివాజీ, పి.లచ్చయ్య, ప్రసాద్, బి.నారాయణ, డి.మల్లేష్ వ్యవహరిస్తారని నిర్వాహకులు తెలిపారు.

కబడ్డీ పోటీలు ప్రారంభిస్తున్న ధనుంజయ కుమార్

ప్రథమ చికిత్స బాక్స్‌లను ఏర్పాటు చేస్తున్న జెసిఐ ప్రతినిధులు

ప్రథమ చికిత్స బాక్స్‌లు ఏర్పాటు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

స్థానిక జెసిఐ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో ప్రథమ చికిత్స బాక్స్‌లు ఏర్పాటు చేశారు. ఆర్‌టిసి బస్టాండ్ జంక్షన్, కలాసి యూనియన్ కార్యాలయం, ఆటో యూనియన్ కార్యాలయం వద్ద ప్రథమ చికిత్స బాక్స్‌లు ఏర్పాటు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ఈ బాక్స్‌ల్లో ఉన్న మందులు ఉపయోగ పడతాయని జెసిఐ అధ్యక్షులు షణ్ముఖరావు తెలిపారు. డిటి గురుప్రసాద్ చేతులమీదుగా ప్రథమ చికిత్స బాక్స్‌లు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో దిల్లేస్, స్వరూప కుమార్, కాళ్ల జయదేవ్, మల్లేసు పాల్గొన్నారు.

ముగిసిన 'పది' ప్రీ ఫైనల్ పరీక్షలు

ప్రజాశక్తి- టెక్కలి

పదవతరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు శుక్రవారంతో ముగిసాయి. చివరిరోజు సాంఘీక శాస్త్రం పరీక్ష నిర్వహించారు. గత నెల 23న ప్రారంభమైన ఈ పరీక్షలు నేటితో ప్రశాంతంగా ముగియడంతో ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు. మరో 18 రోజుల్లో పది పరీక్షలు ప్రారంభం కానుండడంతో ఈలోగా ఈ జవాబు పత్రాల మూల్యాంకన చేపట్టి విద్యార్థులకు సమాధాన పత్రాలందించి లోటుపాట్లను సంబంధిత ఉపాధ్యాయులు వివరించాలి. పకడ్బందీగా పది ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ సంబంధిత ప్రశ్నాపత్రం ముందురోజు వాట్సాప్, గూగుల్, యూట్యూబ్ వంటి సామాజిక మాధ్యమాల్లో విద్యార్థులకు అందుబాటులో ఉండడంతో ప్రీ ఫైనల్ పరీక్షల నిర్వహణలో ఉపాధ్యాయుల లక్ష్యం నెరవేరలేదనే వాదన ఉంది.

పరామర్శిస్తున్న లక్ష్మీదేవి

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

శ్రీకాకుళం రూరల్ :ఇటీవల మరణించిన వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవి శుక్రవారం పరామర్శించారు. బుబమ్మనగర్ కాలనీలో బాన్న లక్ష్మి అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను, బుచ్చిపేట కాలనీలో బగ్గు జగదీశ్వరి అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను, మెట్టు జంక్షన్ వద్ద గొడుగోతు జగదీష్ అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈమెతో పాటు ఆదిత్య విద్యాలయం కరెస్పాండెంట్ చిట్టి రాము మాస్టర్, టిడిపి నాయకులు చిట్టి నాగేశ్వరరావు, బద్రి, శ్రీను పాల్గొన్నారు.

మమతా ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి

శ్రీకాకుళం అర్బన్: సందేశ్‌ఖలీ ఘటనపై బాధ్యత వహిస్తూ పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని తక్షణమే బర్తరఫ్ చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. నగరంలోని ఏడు రోడ్ల కూడలిలో సందేశ్‌ఖలీ ఘటనకు నిరసనగా శుక్రవారం మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలపై అకృత్యాలను అరకట్టాలని, షేక్ షాజహాన్‌ను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నిందితులను కొమ్ముకాయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. అనంతరం మమతా బెనర్జీ దిష్టబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించడంతో పోలీసులు అరెస్టు చేసి విడుల చేశారు. నాయకులు పూడి తిరుపతిరావు, శవ్వాన ఉమామహేశ్వరి, పాల్గొన్నారు.

చేనేత కార్మికులను ఆదుకోవాలి

కోటబొమ్మాళి: టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే చేనేత కార్మికులను ఆదుకోవాలని సాలివాహన కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్ సంఘం చైర్మన్ మంచు కృష్ణారావు కోరారు. ఈ మేరకు మండలంలోని నిమ్మాడ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. టిడిపి హయాంలో అనేక సంక్షేమ పథకాలతో ఆదుకునేవారమని అన్నారు. వైసిపి ప్రభుత్వం అన్ని పథకాలూ నిలుపుదల చేసి నేతన్న నేస్తం పేరుతో కొంతమందిని మాత్రమే చేనేతలను గుర్తించిందని అన్నారు. వర్కు షాపుల్లో, వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్న చేనేతలకు న్యాయం చేయటం లేదని వారికి తెలిపారు మా సంఘం వారు చేనేతలకు ఆదుకోవలసిన పలు డిమాండ్లని తయారు చేసి మీ ముందు ఉంచుతున్నామని తెదేపా అధికారంలోకి రాగానే వీటి ద్వారా చేనేతలకు ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి పద్మశాలి బిసి సాధికార సమితి డైరెక్టర్, సంతబొమ్మాళి మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ కూచెట్టి కాంతారావు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న చేనేత కార్మికులు

పలువురు చేరిక

మండలంలోని నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో సంతబొమ్మాళి మండలం హనుమంతునాయుడుపేట, కోటపాడు పంచాయతీలకు చెందిన వైసిపి నాయకులు టిడిపిలో చేరారు. వీరికి అచ్చెన్న టిడిపి కండువ వేసి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో కోటపాడు పంచాయతీ నుంచి గిన్ని రామారావు, చాట్ల భీమారావు, ఇప్పిలి కృష్ణారావు, లింగూడు సుధీర్, రాపర్తి చిన్నారావు, దువ్వ రమేష్ తదితరులు ఉన్నారు.

విశ్రాంత ఉద్యోగులకు సన్మానం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఆర్‌టిసిలో విధులు నిర్వహిస్తూ ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలల్లో ఉద్యోగ విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులను శుక్రవారం సన్మానించాఉ. విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.ఎస్.రావు (సుమన్) అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు ఎస్.అప్పారావు, ఎస్.ఎస్.ఆర్.శర్మలు మాట్లాడుతూ విరమణ సమయంలో ఉద్యోగులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన బెనిఫిట్స్, ట్రావిలింగ్ కార్డులు, మెడికల్ సదుపాయాలను కల్పించాలన్నారు. అందుకోసం సంఘం ఎల్లప్పుడూ కృషి చేస్తోందన్నారు. ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు తర్ర రామారావు, వీరన్న, వి.రామారావు, పి.ఇ.రావు, ఐ.ఎన్.రావు, కె.ఎం.ఎ.రావు,, డి.ఎ.నారాయణలను సత్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి కొర్లాం గణేష్, ఎం.పెంటయ్య, జామిప్రసాద్, జె.సత్తిరాజు, ఎన్.ఆర్.పి.రావు. ఎస్.సత్యం, ప్రభాకర్, డి.ఎస్.నారాయణ, పి.వి.రావు, బాజీ పాల్గొన్నారు.

అర్హులకు 'ఉన్నతి' రుణాలు : ఎపిఎం

ప్రజాశక్తి- ఆమదాలవలస

స్వయం శక్తి సంఘాల్లో అర్హత గల షెడ్యూల్ కులాల, తెగలకు చెందిన మహిళలు తమ జీవనోపాధులను మెరుగుపర్చుకునేలా చేపడుతున్న ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం ఉన్నతి పథకం ద్వారా ఋణాలను మంజూరు చేస్తున్నట్లు వైఎస్‌ఆర్ క్రాంతి పథం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. శనివారం మండల మహిళా సమాఖ్యలో ఏర్పాటు చేసిన సిబ్బంది సమీక్షా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇప్పటివరకు కేవలం 135 మంది అర్హత గల మహిళలకు రూ.67 లక్షలు ఉన్నతి రుణాలు మంజూరు చేసినట్లు వివరించారు. రుణాలు పొందిన మహిళలు నెలవారి గడువు దాటకుండా, బకాయి లేకుండా, వాయిదాలు చెల్లించిన వారు వడ్డీ చెల్లించనవసరం లేదన్నారు. ఈ రుణాలకు దరఖాస్తు చేసుకోబోయే మహిళలు వారి సంఘ సభ్యుల తీర్మానంతో పాటు గ్రామ సంఘం ఆమోదం తప్పనిసన్నారు. వీధి వ్యాపారస్తులు, తోపుడు బండ్లు, చిన్న చిన్న చిల్లర వర్తకుల పెట్టుబడి నిమిత్తం అన్ని కులాల వారు జగనన్న తోడు రుణాలకు అర్హులని తెలిపారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అకౌంటెంట్ కళ్యాణి, డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్, రైతు ఉత్పత్తిదారుల సంఘాల కో-ఆర్డినేటర్ రామప్పడుతో పాటు క్లస్టర్ కో-ఆర్డినేటర్లు, విఒఎలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎపిఎం కూర్మారావు